TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406


నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 221 | సోమవారం 03-08-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

## ప్రధాని నిర్ణయంతో నా కుమార్తెకు పునర్జన్మ:

**నోయిడా బాలిక తల్లి**

- ప్రధాని మోదీకి బాలిక క్షమాపణ.
- "నా కుమార్తెకు పునర్జన్మ లభించింది" -- తల్లి.
- ప్రధాని క్షమాభిక్షకు తల్లి కృతజ్ఞతలు.
- కేసు కొట్టివేయాలని విజ్ఞప్తి.
- ఎఫ్ఐఆర్‌లో వయసు తప్పుగా నమోదు చేశారని ఆరోపణ.
- సోషల్ మీడియాలో బెదిరింపులు వస్తున్నాయని ఆందోళన.
- మైనర్లపై సోషల్ మీడియా నియంత్రణ కోరిన తల్లి.



2లో

## సీజేపీ భవిష్యత్ కార్యాచరణ.. ఆగస్టు 5న కీలక సమావేశం

- ఆగస్టు 5న సీజేపీ కోర్ కమిటీ కీలక సమావేశం.
- అభిజీత్ దీప్కే నివాసంలో సమావేశం.
- విద్యార్థుల అభిప్రాయాలపై చర్చ.
- విద్యార్థుల కేసుల ఉపసంహరణపై కార్యాచరణ.
- సమావేశం అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటన.




2లో

# బోనాల జాతర..

## మహాకాళిని దర్శించుకున్న సీఎం రేవంత్ --

- బోనాల జాతరలో మహాకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి.
- అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం.
- రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, సంక్షేమం కోసం ప్రార్థనలు.
- బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపిన సీఎం.
- ఆలయ ఏర్పాట్లు, భక్తుల సౌకర్యాలపై అధికారులకు సూచనలు.
- భద్రత, ట్రాఫిక్, పారిశుధ్య ఏర్పాట్లపై దృష్టి.
- మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



తెలంగాణలో అత్యంత వైభవంగా జరిగే బోనాల ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని శ్రీ సింహవాహిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా సీఎం రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేసినట్లు పేర్కొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులను సీఎం పలకరించి, ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రత, ట్రాఫిక్, తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్య ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఆలయ కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు. బోనాల జాతర సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండగా,





## బోనాలు, శివసత్తుల నృత్యాలు..

**ఘనంగా ఉజ్జయిని బోనాల జాతర**



సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. అమ్మవారికి తెల్లవారుజామునే మహా మంగళ హారతి ఇచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్రం ప్రభుత్వం తరఫున బంగారు బోనం, పట్టు వస్త్రాలు సమర్పించారు. పలువురు ప్రముఖులు అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. యువతులు, మహిళలు బోనాలతో, శివసత్తుల నృత్యాలతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.

## వైకాపా హయాంలో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారు:



2లో

- వైకాపాపై మంత్రి అనగాని విమర్శలు.
- "రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారు" వ్యాఖ్య.
- రేపల్లెలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం.
- కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరణ.
- ప్రజల సమస్యల పరిష్కారానికి హామీ.
- మహిళా సాధికారితకు ప్రత్యేక పథకాలు అమలు.

## ఉత్సవాల నిర్వహణకు బిచ్చమెత్తుకోవాలా?:



2లో

## వచ్చే ఐదేళ్లలో డీజిల్, పెట్రోల్ వాహనాలు భారీగా తగ్గుతాయ్: ఆర్టీసీ ఎండీ



2లో

## ఎల్బీనగర్‌లో దారుణం..

**9 నెలల చిన్నారిని నీటిలో ముంచి చంపిన తల్లి**



2లో

## దివ్యాంగులకు ట్రై మోటార్ సైకిళ్లను పంపిణీ చేసిన మంత్రి కొల్లు



మచిలీపట్నం: కృష్ణా జిల్లా మచిలీపట్నంలో దివ్యాంగులకు మూడు చక్రాల మోటార్ వాహనాలను మంత్రి కొల్లు రవీంద్ర పంపిణీ చేశారు. మొత్తం 48 మంది లబ్ధిదారులకు అందజేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1800 మందికి వాహనాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. 70 శాతానికి పైగా అంగవైకల్యం కలిగి, పదోతరగతి చదువుకున్న వారికి సుమారు రూ.1.15 లక్షల విలువైన ట్రై సైకిల్స్ పంపిణీ చేసినట్లు చెప్పారు. దివ్యాంగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని వెల్లడించారు.

## ధరల స్థిరీకరణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**ధరల నియంత్రణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు.**




- రూ.52కే నాణ్యమైన బీపీటీ స్టీమ్ రైస్.
- రూ.50కే బీపీటీ పచ్చి బియ్యం.
- 150 రైతు బజార్లు, 500 రైస్‌మిల్ అవుట్‌లెట్లలో విక్రయాలు.
- బియ్యం ధరల పెరుగుదలపై ప్రభుత్వ కీలక నిర్ణయం.
- కందిపప్పు, పామాయిల్ ధరల నియంత్రణపై దృష్టి.
- వినియోగదారుల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం.

విజయవాడ: ధరల స్థిరీకరణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆదివారం విజయవాడ ఆటోనగర్‌లోని ఏపీఐఐసీ రైతు బజార్‌లో వినియోగదారులతో మాట్లాడారు. వినియోగదారులకు భారీ ఊరటగా రూ.52లకే కిలో నాణ్యమైన బియ్యం అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. 150 రైతు బజార్లు, 500 రైస్‌మిల్ అవుట్‌లెట్లలో ఆదివారం నుంచే విక్రయాలు ప్రారంభించామన్నారు. బియ్యం ధరల పెరుగుదల నేపథ్యంలో వినియోగదారులకు ఉపశమనం కల్పించేందుకు కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో కిలోకు సుమారు రూ.10 వరకు ధరలు పెరిగినట్లు గుర్తించామన్నారు. ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌తో కలిసి తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం సరఫరా చేసేందుకు నిర్ణయించినట్లు చెప్పారు.

2లో

# సంపాదకీయం

## భారతీయ బహుళత్వమే నియంతృత్వం నుంచి రక్ష!



నేటి హిందూత్వ భావజాలం భారతీయ భక్తిమార్గంలోని లలితమైన బహుళత్వాన్ని, స్వేచ్ఛను తుడిచిపెడుతోంది.
పాశ్చాత్య మతాలలోని 'ప్రభువు' భావనను అరువు తెచ్చుకుని, ఒక సర్వాధికారిని, ఒక నియంతను ఆరాధించే సంస్కృతిని హిందూ సమాజంలోకి చొప్పిస్తోంది. దేవుడిని సైతం ఒక రాజకీయ పాలకుడిగా, అధికార కేంద్రంగా మార్చే ప్రక్రియ ఇది.దేవానాంప్రియ తన సామ్రాజ్యంలో ఉన్న ఆటవిక తెగలను (గిరిజనులను) అనునయిస్తున్నాడు. అదే సమయంలో తన వద్ద ఉన్న శక్తిని (శిక్షించే అధికారాన్ని) వారికి గుర్తుచేస్తున్నాడు.
-- సామ్రాట్ అశోక 13వ రాతిశాసనం

జాతీయ రాజ్యం ఏర్పాటులోనే నియంతృత్వానికి సంబంధించిన బీజాలు అంతర్గతంగా ఉన్నాయి. అయితే, భారతదేశంలో శతాబ్దాలుగా వర్ధిల్లిన స్థానిక సంప్రదాయక బహుళత్వం ఆ నియంతృత్వాన్ని ఒక పెద్ద వృక్షంగా ఎదగకుండా అడ్డుకుంటూ వచ్చింది. జాతీయవాదం, జాతీయ రాజ్యం అనేవి కాలక్రమేణా కేంద్రీకృత నియంతృత్వానికి దారితీస్తాయని రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి వారు స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనే గుర్తించి హెచ్చరించారు. గాంధీ కూడా ఈ ప్రమాదాన్ని గ్రహించి, బహుళత్వాన్ని జాతీయవాదంతో మిళితం చేయడానికి ప్రయత్నించారు.

భారత రాజ్యాంగం పౌరులకు జీవించే హక్కు, మాట్లాడే హక్కు వంటి ప్రాథమిక హక్కులను హామీ ఇచ్చింది. కానీ, జాతీయ రాజ్యానికి భౌగోళిక సరిహద్దులు ఎంత ముఖ్యమో, పౌరుల హక్కులపై రాజ్యానికి ఉండే నియంత్రణకూ అంతే బలమైన సరిహద్దులు ఏర్పడ్డాయి. ఆ సరిహద్దుల పేరే 'ప్రివెంటివ్ డిటెన్షన్ లా' (నిరోధక నిర్బంధ చట్టం). భౌతికశాస్త్రంలో 'బ్లాక్ హోల్'లో సర్వ భౌతిక సూత్రాలు ఎలాగైతే విఫలమవుతాయో, ఈ ప్రివెంటివ్ డిటెన్షన్ పరిధిలోకి వచ్చాక పౌరులకు రాజ్యాంగం ఇచ్చిన అన్ని ప్రాథమిక హక్కులు పోతాయి.

సాధారణ చట్టాల ప్రకారం ఒక వ్యక్తిని అరెస్టు చేసినప్పుడు లభించే కనీస రక్షణలు కూడా ఇందులో ఉండవు. రాజ్యాంగంలోని ఈ నిబంధనల నుంచి పుట్టిన సంతానమే నేటి ఉపా (ఖాశూాాూ) వంటి నల్ల చట్టాలు. న్యాయస్థానాలు, ప్రభుత్వాలు చేతులు కలిపి ప్రజల హక్కులను నిరాకరించడం భారత చరిత్రలో కొత్తేమీ కాదు. కానీ, నేడు పౌర సమాజంలో పెరిగిన హిందూత్వ భావజాలం, హిందూ జాతీయవాదం ఇటువంటి ప్రజావ్యతిరేక చట్టాలకు, రాజ్య హింసకు పౌరుల నుంచే ఒక విస్తృతమైన 'సమ్మతి' (జశీఅంవత్) లభించేలా చేస్తున్నాయి. అసలైన ప్రమాదం ఇక్కడే పొంచి ఉంది.

అంబేద్కర్, నెహ్రూలతో సహా ఆధునిక భారత నిర్మాతలంతా కేంద్రీకృత రాజ్యాన్ని గత సమాజంలోని మూర్ఖత్వాలు, సంకుచితత్వాలు, భూస్వామ్య దొరతనం, కులతత్వం నుంచి లభించే విముక్తిగా భావించారు. ఆ విముక్తి కోసమే వారు కేంద్రీకృత రాజ్యాన్ని బలపరచాలని నమ్మారు. ఆ రాజ్యాన్ని నిలపడం కోసం, దేశ సమగ్రత కోసం అవసరమైతే పౌరుల హక్కులను కుదించవచ్చని వారు భావించారు. దాని ఫలితమే రాజ్యాంగంలో నిర్బంధ చట్టాలకు చోటు దక్కడం. దీనివల్ల భారతదేశంలో ప్రభుత్వాలు అనేకసార్లు పేదలు, మైనారిటీల పట్ల వివక్షాపూరితంగా వ్యవహరించాయని మేధావులు, జర్నలిస్టులు నిరంతరం స్పష్టం చేస్తూనే ఉన్నారు. రాజ్యం రహస్యంగా హక్కులను హరించడం ఒక ఎత్తయితే, ఇప్పుడు పౌర సమాజంలోనే ఆ హక్కులు హరించడాన్ని సమర్థించేలా ఒక ఉన్మాద భావజాలం వ్యాప్తి చెందడం పెద్ద విషాదం.

భారతదేశ ఆత్మ నిలబడింది ఇక్కడి వైవిధ్యంలో. మన సాంస్కృతిక, ఆధ్యాత్మిక చరిత్రను పరిశీలిస్తే, భారతీయ భక్తి మార్గం దేవుడిని ఒక సర్వాధికారిగా చూడలేదు. ఇక్కడ దేవుడు స్నేహితుడు (సఖుడు), ప్రియుడు, బిడ్డ, ఆఖరికి వాదనకు దిగే ఒక తోటివాడిగా కనిపిస్తాడు. భగవంతుడితో పౌరుడికి ఉండే సంబంధం స్వేచ్ఛతో కూడుకున్నది. కానీ, పాశ్చాత్య ప్రొటెస్టెంట్ లేదా అబ్రహామిక్ మత భావనలలో 'ప్రభువు' (ఙష్ట్రవ వాశీతీఎ/ ఏఖిఙ్రవతీ) అనే భావన ప్రధానమైనది. అక్కడ దేవుడంటే సర్వశక్తిమంతుడు, ఆజ్ఞలు జారీ చేసేవాడు, భయపడి లొంగిపోవాల్సిన ఒక పాలకుడు (=బశ్రీవతీ).

స్వేచ్ఛను భరించలేని ప్రజలు నియంతను ఆశ్రయించే అవకాశం ఉంటుందని ఎరిక్ ఫ్రామ్ అనే తత్వవేత్త చెప్పారు. నేటి హిందూత్వ భావజాలం భారతీయ భక్తి మార్గంలోని ఈ లలితమైన బహుళత్వాన్ని, స్వేచ్ఛను పూర్తిగా తుడిచిపెడుతోంది. ఇది పాశ్చాత్య మతాలలోని 'ప్రభువు' భావనను అరువు తెచ్చుకుని, ఒక సర్వాధికారిని, ఒక నియంతను ఆరాధించే సంస్కృతిని హిందూ సమాజంలోకి చొప్పిస్తోంది. దేవుడిని సైతం ఒక రాజకీయ పాలకుడిగా, అధికార కేంద్రంగా మార్చే ప్రక్రియ ఇది. దీనివల్లే స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో ఉన్న 'అన్ని మతాలు, సంస్కృతుల సమ్మేళనం' అనే స్పృహ నేడు వెటకారానికి గురవుతోంది. ఒకే చట్టం, ఒకే మతం, ఒకే ధర్మం, ఒకే రాజ్యం అనే ఏకశిలా మూస ఆలోచనలకు ప్రాధాన్యం పెరుగుతోంది.

రాజ్యం కేంద్రీకృతమయ్యేకొద్దీ పౌరుడి హక్కులు ఎలా నలిగిపోతాయో అర్థం చేసుకోవడానికి మన ప్రాచీన రాజకీయ చారిత్రక పరిణామ క్రమమే ఉదాహరణ. మొదటవెలసిన మౌర్య సామ్రాజ్యం ఒక బలమైన కేంద్రీకృత మహా సామ్రాజ్యం. ఆ కాలానికి చెందిన కౌటిల్యుని 'అర్థశాస్త్రం' ప్రకారం... రాజ్యాన్ని నిలపడమే అన్నిటికంటే ప్రధాన లక్ష్యం. అక్కడ ధర్మం కంటే రాజ్యాధికారానిదే పైచేయి. అందుకే, వర్ణ వ్యవస్థలో ఉన్నత స్థానంలో ఉన్న బ్రాహ్మణుడు సైతం రాజద్రోహానికి లేదా రాజధిక్కారానికి పాల్పడితే అతనికి మరణ శిక్ష విధించవచ్చని అర్థశాస్త్రం నిర్దేశించింది. ఇంక సామాన్యుడి పరిస్థితి చెప్పనక్కర్లేదు. ఈ వ్యవస్థలో పౌరుడి కంటే సామ్రాజ్య రక్షణే పరమావధి కాబట్టి, ఇందులో ఒక రకమైన 'మత్స్య న్యాయం' (రాజ్యాధికార బలం) అంతర్లీనంగా చట్టబద్ధమైంది.కానీ, మౌర్య సామ్రాజ్య పతనం తర్వాతి కాలంలో విస్తరించిన గ్రామీణ సమాజాలు, చిన్న చిన్న రాజ్యాల నేపథ్యంలో రూపుదిద్దుకున్న ధర్మశాస్త్రాలు, మనుస్మృతి వంటి స్మృతి గ్రంథాలు దీనికి భిన్నమైన వైఖరిని ప్రదర్శించాయి. ఈ గ్రంథాలలో వర్ణ/ కుల వివక్షలు, సామాజిక అసమానతలు తీవ్రంగా ఉన్న మాట నిజమే అయినప్పటికీ, ఇవి కేంద్రీకృత రాజ్యాధికార బలాన్ని లేదా 'మత్స్య న్యాయాన్ని' పూర్తిగా వ్యతిరేకించాయి. 'రాజు కంటే ధర్మమే గొప్పది' అని ఇవి స్పష్టం చేశాయి. ఈ స్మృతి గ్రంథాలు ఆర్థిక నేరాలలో కింది వర్ణాల కంటే, సమాజంలో ఎక్కువ బాధ్యత కలిగి ఉండాల్సిన బ్రాహ్మణుడికి, క్షత్రియుడికే ఎక్కువ శిక్షలను విధించాయి.చదువు జ్ఞానం ఉన్న శిష్ట వర్గాలనే ఇటువంటి నేరాలలో తీవ్రంగా శిక్షించాలని మనువు భావించాడు. నేటి పరిస్థితి దీనికి పూర్తి విరుద్ధం. అంటే చారిత్రకంగా చూస్తే, కేంద్రీకృత మహా సామ్రాజ్యాల కాలంలోనే (అర్థశాస్త్ర కాలంలో) రాజ్య రక్షణ పేరిట హక్కుల్ని హరించడం తీవ్రంగా ఉండేది. అలాగే ప్రజల హక్కుల గురించి మాట్లాడే నేటి ఆధునిక కేంద్రీకృత రాజ్యంలో మరింత తీవ్రమైన హక్కుల హరణ కనిపిస్తోంది. ఉమ్మడి పౌర స్మృతి పేరుతో గిరిజనుల మైనారిటీల ప్రత్యేక హక్కులను హరించే ప్రమాదం ఉందని, ఒకే ఒక సంస్కృతిని ఎప్పటిలాగే రుద్దే ప్రమాదం ఉందని అందరూ భయపడుతున్నారు. నేటి గ్లోబల్ మెగా నాగరికతల ప్రపంచంలో, జాతీయ రాజ్యం కోసం అమాయకులను బలి చేయడం కూడా అభివృద్ధి పేరుతో, దేశభక్తి పేరుతో ఆమోదం పొందుతోంది. మతం, సంస్కృతి అనే పదాలు దానికి పౌర సమాజంలో సమ్మతిని పెంచుతున్నాయి.ఈ కేంద్రీకృత రాజ్యానికి, ధనస్వామ్యానికి నేడు విడదీయరాని బంధం ఏర్పడింది.

## ఉత్సవాల నిర్వహణకు బిచ్చమెత్తుకోవాలా?:

మొదటిపేజీ తరువాయి
సికింద్రాబాద్: సికింద్రాబాద్ మహాకాళి అమ్మవారిని కేంద్ర మంత్రి బండి సంజయ్ దర్శించుకున్నారు. బోనాల ఏర్పాట్లపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్సవాల నిర్వహణ కోసం బిచ్చమెత్తుకోవాలా?అని ప్రశ్నించారు. జంటనగరాల్లో 3 వేలకు పైగా ఆలయాల్లో బోనాల ఉత్సవాలు జరుగుతాయని, అందుకు రూ.20 కోట్లు సరిపోతాయా? అని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం బోనాలకు నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. జనాభా ప్రాతిపదికన పండుగలు, ఉత్సవాలకు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు

## వచ్చే ఐదేళ్లలో డీజిల్, పెట్రోల్ వాహనాలు భారీగా తగ్గుతాయ్: ఆర్టీసీ ఎండీ

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ప్రజారవాణా వ్యవస్థలో ఎలక్ట్రిక్ బస్సులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలంగాణ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తెలిపారు. బేగంపేటలోని ఐఏఎస్ ఆఫీసర్స్ క్లబ్‌లో కీటో మోటార్స్ ఈవీ బస్సును కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఆర్టీసీ 1,050 ఎలక్ట్రిక్ బస్సులు నడిపిస్తోందని, పీఎం ఈ డ్రైవ్ కింద 2,200 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని తెలిపారు. "ఇంటర్ సిటీ ఆపరేషన్స్‌లో 500 బస్సులు వినియోగిస్తున్నాం. వచ్చే ఐదేళ్లలో డీజిల్, పెట్రోల్ వాహనాలు భారీగా తగ్గుతాయి. లాస్ట్‌మైల్ కనెక్టివిటీ కోసం ఆర్టీసీ ప్రణాళికలు రచిస్తోంది" అని నాగిరెడ్డి తెలిపారు.

## వైకాపా హయాంలో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారు:

మొదటిపేజీ తరువాయి
రేపల్లె: వైకాపా హయాంలో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. బాపట్ల జిల్లా రేపల్లెలో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వపాలన గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళా సాధికారిత కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

## ఎల్బీనగర్‌లో దారుణం..

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ఎల్బీనగర్ సమీపంలోని బైరామల్ గూడాలో దారుణం చోటు చేసుకుంది. రాజేశ్వరి అనే మహిళ తన 9 నెలల కుమార్తె అనురాధను చెరువులో ముంచి చంపేసింది. మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. నిందితురాలిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ధరల స్థిరీకరణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

మొదటిపేజీ తరువాయి
బీపీటీ స్టీమ్ రైస్‌ను రూ.64-65 నుంచి తగ్గించి రూ.52లకే అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. బీపీటీ పచ్చి బియ్యం రూ.58-60 నుంచి తగ్గించి రూ.50లకే నిర్ణయించినట్లు తెలిపారు. నేటి నుంచే సబ్సిడీ ధరల విక్రయాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతాయన్నారు. కందిపప్పు, పామాయిల్ ధరల నియంత్రణపై కూడా ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వినియోగదారుల ప్రయోజనాలే లక్ష్యంగా నిరంతరం చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## 60 ఏళ్లుగా భారత్‌లోనే చైనా సైనికుడు.. కుల ధ్రువీకరణ కోసం పోరాటం

మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లా తిరోడిలో 60 ఏళ్లుగా భారత్‌లోనే నివసిస్తున్న చైనాకు చెందిన మాజీ సైనికుడి కుటుంబం ఇప్పుడు కుల ధ్రువీకరణ పత్రం సమస్యను ఎదుర్కొంటోంది. స్థానిక ప్రభుత్వం నుంచి కుల ధ్రువీకరణ పత్రం పొందడం ఆ కుటుంబానికి పెద్ద సవాల్‌గా మారింది. దీనిపై వాంగ్ కీ కుమారుడు విష్ణు వాంగ్ మాట్లాడుతూ.. "మేం ఇక్కడే పుట్టాం. మేమే భారతీయులమే. అయితే మాకు ఇక్కడ



ఎలాంటి సౌకర్యాలు కల్పించకుంటే మమ్మల్ని తిరిగి చైనాకే పంపించేయండి. మా నాన్నకు ఇప్పుడు 86 ఏళ్లు. తన జీవితంలో ఎక్కువ భాగం ఇక్కడే గడిపాడు. నా కుమార్తెకు ఇప్పుడు 14 ఏళ్లు. కుమారుడు థర్డ్ గ్రేడ్ చదువుతున్నాడు. మా పిల్లలకు కుల ధ్రువీకరణ పత్రాల కోసం సమస్యలు ఎదుర్కొంటున్నాం. చట్టపరంగానే దరఖాస్తు చేసినప్పటికీ మా తండ్రి చైనీయుడు కావడం వల్ల ఇబ్బందిగా మారింది. తండ్రి కులం ఆధారంగా ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తామని అధికారులు చెబుతున్నారు. మా తండ్రికి సంబంధించిన సరైన వివరాలు డాక్యుమెంట్లలో లేవు. మా కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. డబ్బులు పెట్టి కోర్టుల చుట్టూ తిరగలేం' అని విష్ణు వాంగ్ ఆవేదన వ్యక్తం చేశాడు.
1962 ఇండియా-చైనా యుద్ధ సమయంలో గూఢచర్యం కేసులో అరుణాచల్ ప్రదేశ్‌లో వాంగ్ కీని భారత బలగాలు అరెస్టు చేశాయి. అనంతరం అతడిని పలు జైళ్లలో ఉంచారు. ఏడేళ్ల జైలు శిక్ష అనంతరం వాంగ్ కీ 1969లో విడుదల అయ్యారు. అనంతరం అతడు మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లా తిరోడిలో ఉండిపోయాడు. పిండిమిల్లు నడుపుకుంటూ స్థానిక మహిళను వివాహం చేసుకున్నాడు. వారికి ఓ కుమారుడు, ఇద్దరు కుమార్తెలు జన్మించగా, వారికి సైతం పెళ్లిళ్లు జరిగి పిల్లలు పుట్టారు.

## జులైలో శ్రీవారికి రికార్డు స్థాయి హుండీ ఆదాయం!

తిరుమల: తితిదే చరిత్రలోనే అత్యధిక నెలవారీ హుండీ ఆదాయం నమోదైనట్లు తితిదే అధికారులు తెలిపారు. ఒక్క జులై నెలలో స్వామి వారికి రూ.140.28 కోట్ల హుండీ ఆదాయం సమకూరిందని పేర్కొన్నారు. ఇది తితిదే చరిత్రలోనే అత్యధిక నెలవారీ హుండీ సేకరణగా



నిలిచింది. అదే నెలలో 24.52 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు.

## ప్రధాని నిర్ణయంతో నా కుమార్తెకు పునర్జన్మ:

మొదటిపేజీ తరువాయి
పేపర్‌లీక్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు చేసిన నిరసనల్లో భాగంగా ప్రధాని మోదీ (ూవీ ఛీుతీవఅంతీు వీశీంఱ)పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినందుకు నోయిడా పోలీసులు ఓ బాలికపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే ఆమె తన తప్పు తెలుసుకుని ప్రధాని మోదీకి క్షమాపణలు చెప్పిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై బాలిక తల్లి స్పందిస్తూ.. తన కుమార్తెను క్షమించినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేశారు. "ప్రధాని క్షమించడంతో నా కుమార్తెకు కొత్త జీవితం లభించింది. అభ్యంతరకరమైన పదాలను ఉపయోగించినా.. క్షమించి ఆయన గొప్ప మనసును చాటుకున్నారు. ఇవాళ నా కుమార్తె పుట్టినరోజు. ఆమెకు ప్రధాని అత్యంత గొప్ప కానుకగా కొత్త జీవితాన్ని ఇచ్చారు. ఈరోజు ఆమెకు పునర్జన్మ లభించింది" అని పేర్కొన్నారు.
మైనర్లను సోషల్ మీడియా వాడకుండా.. నిరసనల్లో పాల్గొనకుండా నిషేధం విధించాలని బాలిక తల్లి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తన కుమార్తెపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో పోలీసులు ఆమె వయసు 25ఏళ్లుగా నమోదు చేశారని.. కానీ ఆమె వయసు 15 ఏళ్లే అని పేర్కొన్నారు. తన కుమార్తెపై నమోదు చేసిన కేసును కొట్టివేయించాలని ప్రధానిని కోరారు. తప్పు తెలుసుకొని క్షమాపణ చెప్పినప్పటికీ.. ఆమెకు సోషల్ మీడియాలో బెదిరింపులు వస్తున్నాయన్నారు. ఈ విషయంలో అధికారులు జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాగా బాలిక మరోసారి ప్రధాని మోదీకి క్షమాపణలు తెలియజేసింది. నిరసనల్లో భాగంగా కొందరి ప్రభావానికి లోనైన తాను ప్రధానికి (ూవీ వీశీంఱ) వ్యతిరేకంగా చెడు మాటలు మాట్లాడానని పేర్కొంది.

## సీజేపీ భవిష్యత్ కార్యాచరణ.. ఆగస్టు 5న కీలక సమావేశం

మొదటిపేజీ తరువాయి
కాక్రోచ్ జనతా పార్టీ తదుపరి కార్యాచరణపై దృష్టి సారించింది. పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే నివాసంలో (మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్) ఈ నెల 5న కోర్ కమిటీ సమావేశం జరగనుంది. వాలంటీర్లు, విద్యార్థుల అభిప్రాయాలను సేకరించి సమావేశానికి రావాలని సభ్యులు నిర్ణయించుకున్నారు. ఈ ఉద్యమాన్ని క్షేత్రస్థాయికి ఎలా తీసుకెళ్లాలి, విద్యార్థులపై నమోదైన కేసుల ఉపసంహరణ విషయమై కేంద్రంపై ఎలా ఒత్తిడి తీసుకురావాలనే అంశాలపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. అనంతరం విలేకరుల సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నారు. ఇదిలా ఉండగా స్నేహితుల దినోత్సవం సందర్భంగా చిన్నారులతో కలిసి దీప్కే ఆదివారం వేడుకలు నిర్వహించారు
నీట్ ఎఫెక్ట్.. రూ.7.5 కోట్లతో భద్రతకు టెండర్ల ఆహ్వానం
నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వివాదం నేపథ్యంలో ఎన్‌టీఏ పరీక్షల భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తోంది. ప్రధాన కార్యాలయం, ప్రాంతీయ కార్యాలయాలు, సర్వర్ గదులు, స్ట్రాంగ్‌రూమ్‌లు, ప్రశ్నపత్రాల నిల్వ కేంద్రాలకు 24 గంటల భద్రత కల్పించేందుకు సుమారు రూ.7.5 కోట్లతో టెండర్‌ను ఆహ్వానించింది. రెండేళ్ల పాటు అమలయ్యే ఈ ఒప్పందానికి ఆగస్టు 17 వరకు బిడ్లు స్వీకరించనుంది. భద్రతతో పాటు హౌస్‌కీపింగ్, సెక్యూర్ ప్రింటింగ్ (అత్యంత సురక్షితంగా ప్రశ్నపత్రాల ముద్రణ) కోసం టెండర్లను ఆహ్వానిస్తోంది.

## లోకేశ్ సమక్షంలో..

### ఏపీ ప్రభుత్వం-ఆస్ట్రేలియా మధ్య కీలక ఒప్పందాలు

దీని ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను సోలార్ పీవీ తయారీ, సోలార్ ప్యానెళ్ల రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ పరిశోధనలకు జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దడమే కాకుండా, పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా ఖచీూఔ ప్రత్యేక విద్యా శిక్షణా కార్యక్రమాలను రూపొందిస్తుంది. సమ్మిళిత విద్యను బలోపేతం చేసేందుకు ఖచీూఔ, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఏపీ సమగ్ర శిక్ష కలిసి ఆటిజం, న్యూరోడైవర్స్ విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయుల సామర్థ్యం పెంపునకు మరో ఒప్పందం చేసుకున్నాయి. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ఆస్ట్రేలియాకు చెందిన రీబౌండ్ డింపుల్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఎంపిక చేసిన విద్యాసంస్థల్లో ఉచితంగా సాంకేతిక ఆధారిత వర్చువల్ కౌన్సెలింగ్ పైలట్ ప్రాజెక్టును అమలు చేయనున్నాయి. అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు, వృత్తి విద్యా సర్టిఫికేషన్ కోసం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆస్ట్రేలియాకు చెందిన డైనమిక్ లెర్నింగ్ సర్వీసెస్‌ల మధ్య నాలుగో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందాలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబును ఆస్ట్రేలియా సహాయ మంత్రి జూలియన్ హిల్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలుసుకుంది. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, పెట్టుబడులకు గల విస్తృత అవకాశాలను ఆస్ట్రేలియా బృందానికి సీఎం వివరించారు.

## భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక రెవెన్యూ క్లినిక్

విజయనగరం రూరల్: ప్రజల సమస్యలకు వేగవంతమైన, పారదర్శక పరిష్కారం అందించేందుకు సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టరేట్ ఆడిటోరియంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయి శాఖల అధికారులందరూ ఈ




కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతారని పేర్కొన్నారు. ప్రజలు తమ దరఖాస్తుల్లో పేరు, చిరునామా, మొబైల్ నంబర్‌తోపాటు సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలు, ఆధార పత్రాలను జతపరచాలని సూచించారు. గతంలో ఫిర్యాదు చేసిన వారు పాత అర్జీ రశీదును తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపారు.
అర్జీల స్థితిగతులను ప్రజలు సులభంగా తెలుసుకునేలా ప్రభుత్వం ఎస్ఎంఎస్ సేవలను అందుబాటులో ఉంచిందని, సమస్య పరిష్కారం అనంతరం సంబంధిత ఉత్తర్వులు, ఎండార్స్‌మెంట్లు వాట్సప్, రిజిస్టర్ పోస్టు ద్వారా పంపిస్తామని వెల్లడించారు. కలెక్టరేట్‌కు హాజరు కాలేని వారు 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా, ఎవవఎశీఖఎ.ఖజూ.స్త్రశీఐ.ఱఅ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. మండల, మున్సిపల్ కార్యాలయాల్లో అర్జీలు సమర్పించవచ్చన్నారు.

**భూ సమస్యలకు ప్రత్యేక పరిష్కార వేదిక**
ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో 'రెవెన్యూ క్లినిక్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్లినిక్‌కు ఆర్డీవోలు, తహసీల్దార్లు, రెవెన్యు సిబ్బంది హాజరవుతారని చెప్పారు. భూ వివాదాలు, మ్యుటేషన్లు, సర్వేలు, ఇతర రెవెన్యూ సమస్యలు ఎదుర్కొంటున్న రైతులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం పొందాలని రాంసుందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సోషల్ మీడియా చిల్లర రాజకీయాలకు ప్రజలే బుద్ధి చెబుతారు: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- వేములవాడలో ముదిరాజ్ మత్స్యకారుల భవన నిర్మాణానికి భూమిపూజ
- రూ. 6 లక్షలతో నూతన భవనం.. శంకుస్థాపన చేసిన పుల్కం రాజు
- ఆత్మగౌరవ ప్రతీకలుగా కుల సంఘ భవనాలు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ శరవేగంగా అభివృద్ధి

ప్రజాదివాస్

వేములవాడ పట్టణంలో స్థానిక ముదిరాజ్ మత్స్యకారుల నూతన భవన నిర్మాణానికి సుమారు ఆరు లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఆదివారం ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేములవాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్యఅతిథిగా హాజరై, కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ... స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిరంతర సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పట్టణంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇందులో భాగంగానే పట్టణ పరిధిలోని 54 కుల సంఘాల భవన నిర్మాణాల అభివృద్ధికి ప్రతి సంఘానికి రూ. 6 లక్షల చొప్పున నిధులు కేటాయించి, పనులను వేగవంతం చేయడానికి ప్రత్యేక కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. గతంలో అభివృద్ధి నోచుకోని కుల సంఘాలను. కానీ తమ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే చేతల ప్రభుత్వమని నిరూపిస్తోందన్నారు. ఇటువంటి భవనాలు నిర్మించడం వల్ల ఆయా సంఘాల ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. సంఘ సభ్యులందరూ ఒకే చోట చేరి క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించుకోవడానికి, తమ సమాజ పురోగతికి సంబంధించిన విషయాలపై విస్తృతంగా చర్చా కార్యక్రమాలు జరుపుకోవడానికి ఈ భవనాలు వేదికగా నిలుస్తాయని తెలిపారు. అంతేకాకుండా సంఘానికి సంబంధించిన విలువైన వస్తువులు, శుభకార్యక్రమాలు మరియు పండుగల సామాగ్రిని సురక్షితంగా భద్రపరుచుకోవడానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని స్పష్టం చేశారు. సమాజంలో ఐక్యతను పెంపొందించడానికి ఇవి కేంద్ర బిందువులుగా మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే పట్టణాభివృద్ధిపై కొందరు చోటామోటా నేతలు సోషల్ మీడియా వేదికగా నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, అలాంటి వారికి స్థానిక ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెబుతారని చైర్మన్ హెచ్చరించారు. వేములవాడ సమగ్ర పురోగతే లక్ష్యంగా పాలన సాగుతోందని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమర్థవంతమైన నాయకత్వంలో



వేములవాడ పట్టణం అన్ని రంగాల్లోనూ వేగంగా అభివృద్ధి దిశగా ముందుకు వెళుతోందని ఆకాంక్షించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిరంతర శ్రమ, దృఢ సంకల్పంతో పట్టణ ముఖచిత్రం పూర్తిగా మారబోతోందని తెలిపారు. పట్టణ ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించడంతో పాటు, రూపురేఖలు మార్చేలా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం వేగవంతం చేసిందన్నారు. రాజకీయ లబ్ధి కోసం సోషల్ మీడియాలో ఆరోపణలు చేసే చిల్లర నాయకుల మాటలను ప్రజలు ఎవరూ నమ్మరని, క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధే వారికి చెంపపెట్టు అని ఆయన పేర్కొన్నారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుం మధు, పట్టణ కౌన్సిలర్లు తోట రాజు, కొండ రాజశేఖర్, ముదిరాజ్ మత్స్యకార సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి..

-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

ప్రజాదివాస్



రాష్ట్ర ప్రజలంతా ఆషాఢ మాస బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ పిలుపునిచ్చారు. బోనాల పండుగ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఆలయాలు, బోనాల ఉత్సవ కమిటీలకు ఆర్థిక సహాయం అందజేస్తోందని తెలిపారు. హైదరాబాద్ బొగ్గులకుంటలోని దేవాదాయ శాఖ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఆషాఢ మాస బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మలక్‌పేట్ నియోజకవర్గ పరిధిలోని 106 ఆలయాలకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 33 లక్షల విలువైన చెక్కులను ఆలయ కమిటీ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆషాఢ మాస బోనాల నిర్వహణ కోసం మొత్తం రూ. 22 కోట్లను మంజూరు చేసిందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తోందన్నారు. భవిష్యత్ తరాలకు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేసేలా పండుగలను నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో బోనాల ఉత్సవాలను జరుపుకొని, తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని మరింతగా చాటాలని ఆకాంక్షించారు.

# ఆచార్య ప్రఫుల్ల చంద్ర రాయ్ జయంతి సందర్భంగా జాతీయ రసాయన శాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహణ..




ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఇండియన్ ఫాదర్ ఆఫ్ కెమిస్ట్రీగా ప్రసిద్ధి చెందిన ఆచార్య ప్రఫుల్ల చంద్ర రాయ్ జయంతి సందర్భంగా జాతీయ రసాయన శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి ఆచార్య ప్రఫుల్ల చంద్ర రాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రసాయన శాస్త్ర విభాగాధిపతి మీనా మాట్లాడుతూ, భారతదేశంలో ఆధునిక రసాయన శాస్త్ర అభివృద్ధికి ఆచార్య ప్రఫుల్ల చంద్ర రాయ్ చేసిన విశిష్ట సేవలను విద్యార్థులకు వివరించారు. శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడంతో పాటు పరిశోధనల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రసాయన శాస్త్ర ప్రాముఖ్యత, శాస్త్రవేత్తల సేవలపై ఉపన్యాసాలు ఇచ్చి తమ ప్రతిభను చాటుకున్నారు. అలాగే కెమిస్ట్రీ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.

# భీమేశ్వరాలయంలో భక్తుల సందడి

ప్రజాదివాస్



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వారాంతపు సెలవు దినం కావడంతో వేములవాడతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ఎంతో ప్రీతిపాత్రమైన కోడె మొక్కులను భక్తులు భక్తిశ్రద్ధలతో చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి తరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, స్వామివారి దర్శనం వేగంగా అయ్యేలా ఆలయ అధికారులు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించారు.

# భారీ వర్షాలతో కొట్టుకుపోయిన రహదారి.. తక్షణమే పునరుద్ధరించిన గ్రామపంచాయతి




ప్రజాదివాస్

భారీ వర్షాల ప్రభావంతో వట్టిమల్ల గ్రామంలోని మూలవాగు బ్రిడ్జి సమీప రహదారి కొట్టుకుపోవడంతో గ్రామ ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో స్థానికులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే వట్టిమల్ల గ్రామపంచాయతి పాలకవర్గం స్పందించి దెబ్బతిన్న రహదారి పునర్నిర్మాణ పనులను చేపట్టింది. అత్యవసర చర్యలలో భాగంగా తాత్కాలికంగా రహదారిని పునరుద్ధరించి ప్రజల రాకపోకలను తిరిగి ప్రారంభించింది. వర్షాలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామ సర్పంచ్ గుండా వెంకటేష్ గౌడ్ సూచించారు. అత్యవసరం అయితే తప్ప వాగులు, వంకలు, దెబ్బతిన్న రహదారులపై ప్రయాణాలు చేయవద్దని ఆయన కోరారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని సర్పంచ్ తెలిపారు.

# పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన

- చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులు

ప్రజాదివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో నిరుపేద ఒంటరి మహిళ మీసా యాదమ్మకు నిత్యవసర సరుకులు 2000 రూపాయలు ఆర్థిక సహాయం మరియు ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి గ్రామానికి చెందిన నేదురు దేవయ్య గత కొన్ని రోజుల క్రితం తాటి చెట్టు పైనుండి పడి చికిత్స పొందుతూ మరణించడం జరిగింది రెండు కుటుంబాల ఆర్థిక పరిస్థితి పేదరికం గురించి చిట్నేని వెంకటేశ్వరరావుకు కొల్లూరి శంకర్ వారి పరిస్థితి గురించి వివరించగా వారు వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా బాధ్యత కుటుంబ సభ్యులు ఆపదలో ఉన్న వారికి ఆదుకుని ఆర్థిక సహాయం అందించే మనస్తత్వం గల వెంకటేశ్వరరావు కు పలు గ్రామాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కొల్లూరు శంకర్ చిట్నేని శ్రీనివాసరావు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

ప్రజాదివాస్



వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామానికి చెందిన విక్కుర్తి సాయిబాబు తండ్రి నారాయణ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. శాత్రాజుపల్లిలోని బాధిత నివాసానికి వెళ్లిన ఆయన నారాయణ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, కేడీసిసి బ్యాంక్ డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి, రేగుల రాజేశం, వెంగళ శ్రీకాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, నాయకులు ప్రేమ్ చారి, సతీష్ రెడ్డి, బాలయ్య, వెంకటేశం, జనార్ధన్ రెడ్డి, పరశురాం, మ్యాకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు...

చందుర్తి మండలం /ప్రజాదివాస్ ఆగస్టు 02



చందుర్తి మండలం బండపల్లి-ఎన్గల్ గ్రామాల మధ్య ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది...ఎన్గల్ గ్రామానికి చెందిన పులి ప్రణయ్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అదుపుతప్పి కింద పడడంతో తలకు తీవ్రంగా గాయాలయ్యాయి... అటుగా వెళుతున్న ప్రయాణికులు, స్థానికులు వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో ఈఎంటి ప్రశాంత్, పైలెట్ తోట నరేందర్ చేరుకొని ప్రథమ చికిత్స చేసి అనంతరం వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# ఐటీఐ ఏటీసీ శిక్షణార్థులకు రిపోర్టింగ్ గడువు పొడిగింపు..

ప్రజాదివాస్




కామారెడ్డి జిల్లా తాడ్వాయి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ), ఏటీసీలో ప్రవేశం పొందిన శిక్షణార్థులు సంస్థలో రిపోర్ట్ చేయడానికి గడువును ఆగస్టు 4, 2026 సాయంత్రం 5 గంటల వరకు పొడిగించినట్లు సంస్థ ప్రిన్సిపాల్ శ్రీధర్ రాజు తెలిపారు. ఇప్పటివరకు సంస్థలో రిపోర్ట్ చేయని శిక్షణార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలని ఆయన కోరారు. గడువు ముగిసిన అనంతరం రిపోర్ట్ చేసే అవకాశాలు ఉండకపోవచ్చని పేర్కొంటూ, శిక్షణార్థులు చివరి తేదీ కోసం వేచి ఉండకుండా వీలైనంత త్వరగా సంస్థకు హాజరై ప్రవేశ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. రిపోర్టింగ్ గడువు పొడిగింపును ప్రతి శిక్షణార్థి వినియోగించుకుని సకాలంలో సంస్థలో హాజరై తమ శిక్షణను ప్రారంభించాలని ప్రిన్సిపాల్ శ్రీధర్ రాజు విజ్ఞప్తి చేశారు.

# జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కుమార్తె వివాహ ఆహ్వాన కార్యక్రమం..

ప్రజాదివాస్



జుక్కల్ శాసనసభ్యులు శ్రీ తోట లక్ష్మీకాంతరావు తన కుమార్తె వివాహ మహోత్సవానికి రాష్ట్రంలోని పలువురు ప్రముఖులను స్వయంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర నీటిపారుదల ౘ పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికలను అందజేశారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు మంత్రులు, పార్లమెంట్ సభ్యులు (ఎంపీలు), శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు), శాసన మండలి సభ్యులు (ఎమ్మెల్సీలు), వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు, సీనియర్ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులను కూడా కలిసి తన కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆహ్వానం అందుకున్న ప్రజాప్రతినిధులు, నాయకులు వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదిస్తామని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు హామీ ఇచ్చి, వివాహ మహోత్సవం విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు.

# ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యార్థుల సమస్యలే : టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ..

- సమస్యల పరిష్కారానికి దశలవారీ పోరాటానికి సిద్ధం
- కామారెడ్డిలో రాష్ట్ర కమిటీ సమావేశం

ప్రజాదివాస్



ఉపాధ్యాయుల సమస్యలన్నీ విద్యార్థుల విద్యా హక్కుతో ముడిపడి ఉన్నవేనని, వాటి పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులను ఏకం చేసి దశలవారీ పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించింది. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాలలో జరిగిన టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా పాలన అస్తవ్యస్తంగా మారిందని, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందన్నారు. హేతుబద్ధీకరణకు సంబంధించిన జీఓ-25ను వెంటనే సవరించాలని, అది విద్యారంగానికి మరణశాసనంగా మారిందని విమర్శించారు. అలాగే డీఈఓ, డిప్యూటీ ఈఓ, ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయాలని, ఆగస్టు 15లోగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ అమలు ఆలస్యం చేయడం సరికాదని, ఆరు డీఏ వాయిదాలను విడుదల చేయడంతో పాటు పెండింగ్ బిల్లుల చెల్లింపుల్లో పారదర్శకత పాటించాలని కోరారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని అన్ని ఆసుపత్రుల్లో సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. వెంకట్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి వివిధ వేదికలపై భిన్నమైన ప్రకటనలు చేయడం శోచనీయమన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 7 శాతం లోపే కేటాయింపులు ఉండగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పడం వాస్తవాలకు విరుద్ధమని విమర్శించారు. నూతన విద్యా విధానం2020 అమలుతో దేశవ్యాప్తంగా వేలాది పాఠశాలలు మూతపడ్డాయని, తెలంగాణలో కూడా అమలు చేస్తే ప్రభుత్వ పాఠశాలలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. జీఓ-317 బాధితులకు న్యాయం చేయాలని, జీఓ-190ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, కాంగ్రెస్ ఎన్నికల హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, గిరిజన సంక్షేమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మహాత్మా జ్యోతిబా పూలే గురుకులాల టైమ్‌టేబుల్‌ను ఇతర గురుకులాల మాదిరిగా సవరించాలని కోరారు. టెట్ నిర్వహణపై కూడా రాష్ట్ర కమిటీ కీలక సూచనలు చేసింది. సబ్జెక్టుల వారీగా ప్రత్యేక టెట్ నిర్వహించాలని, సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు సర్వీస్ వెయిటేజీ కల్పించాలని, 2009 విద్యాహక్కు చట్టానికి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేసింది. అలాగే 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల అంశంలో ప్రభుత్వం హైకోర్టులో దాఖలు చేసిన లీవ్ పిటిషన్‌ను వెనక్కి తీసుకుని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చావ దుర్గాభవాని, ఎం. రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి టీ. లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు వి. శాంతికుమారి, డి. సత్యానంద్, ఎస్. మల్లారెడ్డి, బి. రాజు, కె. రంజిత్ కుమార్, ఎస్. రవిప్రసాద్ గౌడ్, కె. రవికుమార్, జి. శ్రీధర్, ఎ. సింహాచలం, వై. జ్ఞానమంజరి, ఎం. వెంకటప్ప, పి. వెంకటేశ్వర్లు, జే. యాకయ్య, సీనియర్ నాయకులు పి. మాణిక్ రెడ్డి, ఎన్. కిష్టయ్య, ఎస్‌వై కొండల్‌రావు, మస్తాన్‌రావు, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆకుల బాబు, ప్రధాన కార్యదర్శి సాయిలుతో పాటు రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్నేహమే శాశ్వతం.. కాలాన్నీ జయించే బంధమే నిజమైన స్నేహం

- ధర్మారం 198990 బ్యాచ్ మిత్రుల ఆత్మీయ కలయికలో కొల్లూరి ఇమ్మానియేల్ సందేశం

ప్రజాదివాస్

ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మారం 198990 బ్యాచ్ మిత్రుల గెట్-టుగెదర్ కార్యక్రమం ఆదివారం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ మిత్రులంతా ఒకే వేదికపై కలుసుకుని స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కొల్లూరి ఇమ్మానియేల్ మాట్లాడుతూ స్నేహం అనేది దేవుడిచ్చిన అపురూపమైన వరమని, స్వార్థం లేని అనుబంధమే నిజమైన స్నేహమని పేర్కొన్నారు. "దేవుని చిరునవ్వులోంచి స్నేహం పూసింది.. జీవనికి అది చూడగానే దాహం వేసింది" అంటూ స్నేహం గొప్పతనాన్ని హృద్యంగా వివరించారు. స్నేహమంటే మనతో సుఖదుఃఖాల్లో తోడుగా నిలిచే మరో మనసని, మంచి స్నేహితులు ఉండటం జీవితంలో లభించే గొప్ప సంపద అని అన్నారు. హోదాలు, పరిస్థితులు, దూరాలు మారినా నిజమైన స్నేహబంధం ఎప్పటికీ చెదరదని పేర్కొన్నారు. జీవితంలో ముందుకు సాగేందుకు అవసరమైన ఆత్మవిశ్వాసం, ధైర్యం, ఆనందాన్ని అందించే గొప్ప శక్తుల్లో స్నేహం ఒకటని తెలిపారు. ఉన్నతమైన స్నేహానికి దైవం సైతం దాసోహమవుతుందని, కాలాన్ని సైతం జయించే అనుబంధమే నిజమైన స్నేహమని అన్నారు. పరస్పర నమ్మకం, ఆప్యాయత, ప్రేమతో కూడిన స్నేహబంధాలను జీవితాంతం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. స్నేహం చేసినప్పుడే దాని అసలైన విలువ తెలుస్తుందని తెలిపారు. అనంతరం మిత్రులంతా ఒకరికొకరు ఫ్రెండ్షిప్ డే బ్యాండ్లు కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య స్నేహితుల దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నమిండ్ల క్లైమెంట్, గుడిపాక సంజీవ్, లకిడ రామారావు, మధు, ప్రభాకర్, తిమ్మాపురం బాబురావు, సంపత్, పూల రమేష్, రుద్రపు రాజు, వెలుపుల కిరణ్, రాజేందర్, యాక లక్ష్మి, ప్రమీల, పద్మ, శోభ, ఆఫ్రిధా తదితరులు పాల్గొన్నారు.

# స్నేహం అంటే కేవలం పరిచయం కాదు...

- పోరాటంలో పక్కన నిలబడే నమ్మకం.

ప్రజాదివాస్



కష్టసుఖాల్లో చేయూతనిస్తూ, జీవిత ప్రయాణంలో తోడుగా నిలిచే బంధమే నిజమైన స్నేహం. ఫ్రెండ్షిప్ డే సందర్భంగా ప్రతి మిత్రుడికి, ప్రతి స్నేహితురాలికి హృదయపూర్వక శు భాకాంక్షలు. కాలేజీ రోజుల నుంచి నేటి సామాజిక, కార్మిక, ప్రజా ఉద్యమాల వరకు మూడు దశాబ్దాలకు పైగా మా స్నేహబంధం కొనసాగుతోంది. ఈ 13 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు, సవాళ్లు, విజయాలు, అనుభవాలను కలిసి ఎదుర్కొన్నాం. పరస్పర నమ్మకం, ఐక్యత, విలువల పట్ల నిబద్ధతే మా స్నేహాన్ని మరింత బలపరిచాయి. సమానత్వం, విద్య, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో కలిసి ముందుకు సాగుదాం. స్నేహం అనేది కేవలం పరిచయం కాదు; అవసరమైన సమయంలో అండగా నిలిచే పోరాట స్ఫూర్తి, నమ్మకం, బాధ్యత. ప్రతి ఒక్కరూ తమ స్నేహబంధాలను మరింత బలోపేతం చేసుకుంటూ, ప్రేమ, పరస్పర గౌరవం, ఐక్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ అందరికీ మరోసారి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు. తెలుపుతూ

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన టేక్మాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్

ప్రజాదివాస్



ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలంలో రైతు వేదికల్లోసీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందచేయడం జరిగింది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సత్యాన్న మెదక్ జిల్లా నాయకులు ఆశోక్ రెడ్డి మెదక్ జిల్లా మాజీ మైనార్టీ అధ్యక్షులు మజహర్ టేక్మాల్ సర్పంచ సుధాకర్ ఉపసర్పంచ్ శంకరయ్య మండల సీనియర్ నాయకులు సూబెదర్ మానికిషన్ గారు యన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు మహేష్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగశీ రాష్ట్ర నాయకులు మానసనగారి నాగరాజు మాదిగ గారు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేష్ గారు టేక్మాల్ టౌన్ అధ్యక్షులు కిషోర్ గారు సాయి తేజ గారు ఎలుపేట సర్పంచ నర్సింహా రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడి గారు కేషిరెడ్డి గారు మోహన్ రెడ్డి గారు సర్పని లక్షణ్ గారు జోగిపేట మార్కెట్ డైరెక్టర్ సంగమేష్ గారు ఆకులపాలి పాపయ్య గారు కొసంగి ఉపసర్పంచ్ శుభరావు గారు ప్రేమ్ కుమార్ గారు ప్రవీణ్ గారు మెదలైన వరున్నారు మరియు టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయితీ మార్కెట్ లో సీసీ రోడ్డు ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు 30లక్షల రూపాయల పని ప్రారంభించడం జరిగింది నిధులు కేటాయించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహా గారికి ధన్యవాదములు తెలియచేసారు ప్రజా పాలనలో ప్రజా సౌకర్యాలు మెరుగుపడుతున్నాయి అన్నారు.

# సామాజిక న్యాయం తెలంగాణ రక్షణ సేన లక్ష్యం

- సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ రక్షణ సేన సదస్సు
- ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా నిర్వహణ...
- రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా తరలిరావాలని పిలుపు
- ఆగస్టు 6న రాష్ట్రస్థాయి సంకల్ప సభ

ప్రజాదివాస్

తెలంగాణలో సామాజిక న్యాయం, అన్ని వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం లక్ష్యంతో తెలంగాణ రక్షణ సేన పార్టీ ఈ నెల 6న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు, గజ్వేల్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి కొట్టాల యాదగిరి ముదిరాజ్ స్పష్టం చేశారు. ఆదివారం గజ్వేల్ లో సదస్సు పోస్టర్ ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఈ సభను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం ఆశించిన స్థాయిలో సామాజిక న్యాయం జరగలేదని, సమాజంలోని ప్రతి వర్గానికి, ముఖ్యంగా వెనుక బడిన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సంకల్ప సభతో సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వానికి ప్రజాభిప్రాయాన్ని బలంగా వినిపించనున్నట్లు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆకాంక్షించిన సామాజిక తెలంగాణ నిర్మాణమే సభ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీ వర్గాలకు చెందిన అనేక కులాల వారికి కనీసం గ్రామ సర్పంచ్ స్థాయిలో కూడా రాజకీయ అవకాశాలు




లభించడం లేదని, అన్ని సామాజిక వర్గాలకు రాజ్యాధికారంలో సముచిత వాటా కల్పించే దిశగా ఈ సభ వేదిక కానుందని చెప్పారు.రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు, మేధావులు, యువత, సామాజిక సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, కుమార్, వెంకటేష్ , అశోక్, చందు, రాజేష్, కిషన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి:

- ఝరాసంగం ఎంపీడీఓ, ఎస్సై క్రాంతికుమార్ పాటీల్
- ఈదులపల్లి గ్రామసభలో రోడ్డు భద్రత, నేరాల నివారణపై ప్రజా అవగాహన

ప్రజాదివాస్

ఝరాసంగం మండలం ఈదులపల్లి గ్రామంలో శనివారం రోజున గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఝరాసంగం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)తో పాటు ఝరాసంగం సబ్ ఇన్ స్పెక్టర్ (ఎస్సై) క్రాంతికుమార్ పాటీల్ హాజరై మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న పలు నేరాలు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్థులకు సమగ్రంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రహదారి భద్రతపై ఝరాసంగం ఎస్సై క్రాంతికుమార్ పాటీల్ ప్రత్యేకంగా స్పందిస్తూ మాట్లాడిన వివరాలు: వాహనదారులు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా భద్రతా నియమాలు పాటించాలి. ద్విచక్ర వాహనదారులు ప్రాణ రక్షణ కోసం తప్పనిసరిగా శిరస్త్రాణం (హెల్మెట్)




ధరించాలి, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలి.సురక్షిత ప్రయాణం కోసం మద్యం తాగి వాహనాలు నడపకూడదు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయి. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురైతే వాహన యజమానులు, తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. ప్రతి వాహనానికి సక్రమమైన భీమా సౌకర్యం కలిగి ఉండాలని స్పష్టం చేశారు.అలాగే ఈ గ్రామసభలో అధికారులు ఇతర ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు: ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. అపరిచిత వ్యక్తులకు రహస్య సంఖ్యలు (ఓటీపీలు) చెప్పవద్దు. అనుమానాస్పద లింకులు నొక్కడం, గుర్తుతెలియని ఫైళ్లను డౌన్‌లోడ్ చేయడం చేయవద్దు. వాట్సాప్ దృశ్య శ్రవణ (వీడియో) పిలుపులు, టెలిగ్రామ్ పనులు, ఆన్‌లైన్ ఆటలు, తక్కువ ధరకు వాహనాల విక్రయాలు మరియు నెట్‌వర్క్ టవర్ల ఏర్పాటు పేరిట వచ్చే మోసపూరిత ప్రకటనలను నమ్మకూడదు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వాడకాన్ని సంపూర్ణంగా అరికట్టాలి. గంజాయి సాగు చేయడం, సేవించడం, విక్రయించడం, రవాణా చేయడం లేదా దాచుకోవడం చట్టరీత్యా నేరం.జూదం నివారణ: గ్రామంలో పేకాట ఆడటం, పందెములు కాయడం మరియు ఆన్‌లైన్ జూదాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. వర్షాలు కురుస్తున్నందున చెరువులు, వాగులలో ఈతకు లేదా చేపల వేటకు వెళ్లవద్దు. నీటి ప్రవాహాల వద్ద చిత్రాలు (సెల్ఫీలు), వీడియోల కోసం సాహసాలు చేయవద్దు. విద్యుత్ స్తంభాలను తాకకూడదు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కోనేరు చిన్ని పుట్టినరోజు వేడుకలు

- కొత్తగూడెం ఎమ్మెల్యేగా కోనేరు చిన్ని ఈసారి పక్కా.

ప్రజాదివాస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ చిన్ని పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా వారి నివాస ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు నాయకులు వ్యాపారస్తులు స్కూల్ యజమానులు మీడియా మిత్రులు పాల్గొని కోనేరు సత్యనారాయణ కి బొకేలు పూలదండలు శాలువాలు తో శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కోనేరు నాగేశ్వరరావు మాజీ మంత్రి వారి కుమారులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల



హృదయాలలో చేరగానే ముద్ర వేసుకున్నారని ఇటువంటి వారి నాయకత్వంలో మేము పని చేస్తామని రాబోవు రాబోయే శాసన సభ ఎన్నికలలో కచ్చితంగా కోనేరు సత్యనారాయణ అని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని అధిష్టానంతో కొట్లాడైనా సరే ఎమ్మెల్యే టికెట్ కోనేరు చిన్ని కైవసం చేసుకుంటారని మేమందరం వారి వెంటే ఉంటూ వారు ఎమ్మెల్యే అయ్యేవరకు నిద్రపోమని అన్నారు ముందుగా సన్మాన కార్యక్రమం అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన పెద్ద కేక్ ని కటింగ్ చేసిన కోనేరు చిన్ని. మద్దెల శివకుమార్ సంగీతం అందరిని ఆకట్టుకుంది. అనంతరం వచ్చిన వారందరికీ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది  ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల చంద్రశేఖర రావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు పూర్ణచంద్రరావు జే వి ఎస్ చౌదరి గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత  సీనియర్ కార్పొరేటర్ రావి రాంబాబు ఆకునూరి సుప్రియ ఆకునూరి కనకరాజు మద్దెల శివకుమార్ ఆంటోనీ పాల్ జెపి కుమార్ జెపి సైమన్ కార్పొరేటర్లు వ్యాపారస్తులు స్కూల్స్ యజమానులు కాలేజీ యజమానులు సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు నెంబర్లు కోనేరు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# కోహిర్ అండర్ బ్రిడ్జి వద్ద కన్వెక్స్ మిర్రర్ పెట్టాలి..

- ప్రమాదాల భయంతో ప్రయాణికులు.

ప్రజాదివాస్

కోహిర్ చౌరస్తా అండర్ బ్రిడ్జి నుంచి ప్రధాన రహదారిపైకి వచ్చే సమయంలో కన్వెక్స్ మిర్రర్ (ప్రతిబింబ అద్దం) లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక పోవడంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోంది. ప్రతి రోజూ వందలాది ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నందున వెంటనే భద్రతా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని సంబంధిత



అధికారులు వెంటనే స్పందించి అండర్ బ్రిడ్జి వద్ద ప్రతిబింబ అద్దాన్ని ఏర్పాటు చేసి వాహనదారుల ప్రాణాలను కాపాడాలని స్థానిక ప్రజలు వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రసన్నాంజనేయ రెడ్డి సంఘం గౌరవాధ్యక్షుడి గా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఏకగ్రీవ ఎంపిక..

ప్రజాదివాస్



ప్రసన్నాంజనేయ రెడ్డి సంఘం గౌరవాధ్యక్షుడి గా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సంఘం కార్యవర్గ సభ్యులు ఆదివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రెడ్డి సంఘం అభ్యున్నతికి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో కూడా సంఘం చేపట్టనున్న సామాజిక సేవా కార్యక్రమాలకు అండగా నిలిచి మార్గనిర్దేశనం చేయాలని కోరారు.సంఘం ఉపాధ్యక్షుడు నర్సారెడ్డి మాట్లాడుతూ, సంఘ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం గౌరవాధ్యక్షుడు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, రెడ్డి సంఘం చేపట్టే ప్రతి కార్యక్రమంలో ముందుండి పాల్గొంటానని, సంఘ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ, సంఘం అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామచంద్రరెడ్డి, ఉపాధ్యక్షుడు కోశాధికారి, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, సంఘ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వీక్లీ మార్కెట్‌లో లక్ష్మమ్మ దేవికి ఘనంగా బోనాలు..

-వడ్రంగి వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు

ప్రజాదివాస్



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల పండుగను కామారెడ్డి పట్టణంలోని గడి వీక్లీ మార్కెట్‌లో గల శ్రీ లక్ష్మమ్మ దేవి ఆలయంలో వడ్రంగి వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.వడ్రంగి ఆత్మీయ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు కుల బంధువులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టెంకాయ కొట్టి బోనాల కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో బోనాల వంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రార్థించారు. బోనాల వేడుకలతో వీక్లీ మార్కెట్ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకోగా, కార్యక్రమంలో వడ్రంగి కుల బంధువులు, కాలనీవాసులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# పుల్కల్ మండల కేంద్రంలో ఘనంగాలిశ్రీ శ్రీ పోచమ్మ దేవాలయం బోనాలు...

ప్రజాదివాస్

పుల్కల్ మండల కేంద్రంలో– ఆషాడం మాసం బోనాలు ఆటపాటలతో ఆడపడుచులు. నృత్యాలతో ఘనంగా బోనాల పండుగ జరపడం జరిగింది



సందర్భంగా, పుల్కల్ మండల కేంద్రంలో శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయం బోనాల ఉత్సవంలో మహిళలు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అందరూ కలిసి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారులు ఆటపాటలతో బోనాల పండుగ అమ్మవారి కృపతో ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు కలగాలని మహిళలు ఆకాంక్షించారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల పండుగ

ప్రజాదివాస్

ఆర్మూర్ పట్టణంలోని శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముదిరాజ్ సంఘం కుల పెద్దలు సభ్యులు అన్ని విధాల ఏర్పాటు చేయడం జరిగింది. ఇరువైపుల రోడ్లు పిచ్చి మొక్కలను తీసివేయడం జరిగింది. అలాగే మంచినీటిపస్తుది టెంటు వేయించడం జరిగింది. ఉదయం నుండి దాదాపు 5,000 మంది పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమతో ముక్కలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్ద బజార్ అధ్యక్షులు బోండ్ల పెద్దలు రాజధాం నగర్ సంఘం అధ్యక్షులు అధ్యక్షులు జంగిడి భోజన ఆలయ కమిటీ అధ్యక్షులు గాజం మచ్చేందర్ కుల పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు భక్తులందరూ పాల్గొన్నారు.

# గవిచర్ల గ్రామనికి దేవాదుల నీరు

**– గవిచర్ల గ్రామ సర్పంచ్ బాసి పాక సదయ్య చురువతో**

ప్రజాదివాస్



ఆదివారం గవిచర్ల గ్రామానికి దేవాదులఎత్తిపోతల పథకంలో భాగంగా సింగారం నుండి మనకు వచ్చే కాలువ ద్వారా డి ఈ ఏ ఈ చొరవలతో మన గవిచర్ల గ్రామ సర్పంచ్ బాసి పాక సదయ్య మూడు రోజులు శ్రమించి ఆదివారం మన గవిచర్ల ఊరచెరువు మరియు రాయికుంట్లోకి నీటిని తీసుకువచ్చినారు ఇట్టి నీటిని రైతులందరూ వినియోగించుకోవలసిందిగా కోరుచున్నాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ గుమ్మడి సంపత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు గోలి రవి గుల్లపెల్లి తిరుపతి రావుల చిన్న రామకృష్ణ రావుల రామకృష్ణ పాల్గొన్నారు.

# దమ్మపేటలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శంకుస్థాపన



ప్రజాదివాస్

దమ్మపేట: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలో నిర్వహించిన "హలో శుభోదయం" కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ప్రభుత్వ హామీల కమిటీ సభ్యుడిగా ఉన్న ఆయన, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన తొలి హామీని నెరవేరుస్తూ దమ్మపేట ఉప్పరబజార్‌లో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ హాల్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన మొదటి మాటను ఈ రోజు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని క్రమం తప్పకుండా నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. అనంతరం "హలో శుభోదయం" కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు.

# మాజీ ఎమ్మెల్యే తనయుడు నిదర్శన్ రెడ్డితో నాడు నాటిన మొక్కను నేడు సంరక్షణ చేసిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య

ప్రజాదివాస్



మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తనయుడు పెద్ది నిదర్శన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య వెలగ మొక్కను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ మనుగడకు చెట్లే మూలాధారం అన్నారు. నాటి ఎమ్మెల్యే మీటింగ్ లో ఉండి రాని ఎడల తన సలహా మేరకు అప్పుడు తన తనయునితో పుట్టినరోజు సందర్భంగా వెలగ మొక్క ను నాటించి సంతోషంగా ఉందన్నారు. ఇప్పుడు తండ్రి లేని లోటు బాధాకరమైన విషయంమని చింతించి. తెలంగాణ ఉద్యమ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి కి సమ్మయ్య జోహార్లు అర్పించారు.

# అశ్వారావుపేటలో టీజేఎంయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం

**– 30 మంది జర్నలిస్టులకు సభ్యత్వ రసీదులు అందజేత**

**– యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు**

ప్రజాదివాస్

అశ్వారావుపేట పట్టణంలో ఆదివారం తెలంగాణ జర్నలిస్ట్స్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) రాష్ట్ర యూనియన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఉదయరాఘవేంద్ర , అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షుడు నూనె హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్టేట్ ఈసీ, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్, జిల్లా కోశాధికారి ఏ.ఎం. కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్ మాట్లాడుతూ టీజేఎంయూ రాష్ట్ర యూనియన్ స్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ సేవలను వివరించారు. అలాగే యూనియన్ అనుబంధ సంస్థ నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (ఎన్ యూ జే ఐ) లక్ష్యాలు, జర్నలిస్టుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. అనంతరం స్టేట్ ఈసీ, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్ చేతుల మీదుగా 24 మంది జర్నలిస్టులకు సభ్యత్వ రసీదులు అందజేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారిపై నమోదవుతున్న కేసుల విషయంలో యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సభ్యులకు 24 గంటలూ, వారంలో ఏడు రోజులూ యూనియన్ నాయకత్వం అందుబాటులో ఉంటుందని చెప్పారు. అశ్వారావుపేట నియోజకవర్గం, మండల స్థాయిలో పదవులు చేపట్టే సభ్యులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. త్వరలో అశ్వారావుపేట నియోజకవర్గంలో భారీ స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమంతో పాటు నియోజకవర్గ కమిటీ ఏర్పాటు కోసం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని, ఆ సమావేశానికి రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గంలోని జర్నలిస్టులు, మండల స్థాయి రిపోర్టర్లు సభ్యత్వాలు తీసుకుని యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని, కొత్త సభ్యులను చేర్చి జర్నలిస్టుల సంక్షేమానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా స్టాఫర్లు,





అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులు, మండల స్థాయి రిపోర్టర్లు, యూనియన్ సభ్యులు. ఎన్ సుబ్బారావు. పి సత్యనారాయణ. ఎం రవికుమార్. కే నరసింహారావు. యు హరి బ్రహ్మానందం. టి శివ శంకర్. జే దేవరాజు. ఏ శ్రీనివాస్ ముళ్లగిరి రమేష్. టి చంద్రశేఖర్. టీ మధు ప్రశాంత్. రాయల పోలయ్య. షేక్ అబ్బాస్. బి రాము. ఎస్ రాజశేఖర్. మడకం వెంకన్న బాబు. ఎస్కే గని. నార్లపాటి సోమేశ్వరావు. కొండ అరుణ్ కుమార్ . ఎం విజయ్. కే దుర్గారావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలి

**– సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపతి వెంకటేశ్వర్లు**

ప్రజాదివాస్

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద విధానాలు, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపతి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. పరకాలలోని ఎఫ్‌జే ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల రెండో రోజు కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల చక్రపాణి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా, ముఖ్య అతిథిగా పాల్గొన్న భూపతి వెంకటేశ్వర్లు "మతంమతోన్మాదం" అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ



రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తోందని విమర్శించారు. కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులకు రక్షణగా ఉన్న చట్టాలను బలహీనపరిచే చర్యల వల్ల నిరుద్యోగం, పేదరికం, ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని ఆరోపించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు హిందుత్వ పేరుతో మతపరమైన విద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తూ సమాజంలో విభజన సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. రాజ్యాంగంలోని లౌకిక, ప్రజాస్వామ్య, సామ్యవాద విలువలను బలహీనపరిచే ఆలోచనలు బీజేపీకి ఉన్నాయని కూడా విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలందరినీ ఐక్యం చేసి విస్తృత ప్రజా ఉద్యమాలు నిర్మించాలని భూపతి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. చుక్కయ్య, జిల్లా కమిటీ సభ్యులు టి. ఉప్పలయ్య, గొడుగు వెంకట్, కె. లింగయ్య, దొగ్గెల తిరుపతి, పరకాల పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్, నాయకులు బొచ్చు ఆదాం, జి. మహేందర్, కుక్కముడి రవీందర్, బొచ్చు ఈశ్వర్, బొజ్జ హేమంత్, చరణ్, రౌతు శ్రీలత, మోహన్, కమల్, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# పాత పాల్వంచలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో శ్రీరామ హృదయ కలశం; ప్రత్యేక పూజలు

**– పూజల్లో పాల్గొన్న 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి**

ప్రజాదివాస్

శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో శ్రీరామ హృదయ కలశంతో పాత పాల్వంచలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకకళ్యాణార్థం చేసే పూజలను ఆదివారం పూజారులు కందాల ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజలు అనంతరం విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ముఖ్య అతిధి గా పాల్గొని పూజలు చేశారు. దేవాలయం నూతన ఇ.ఓ గా బాధ్యతలు స్వీకరించిన విజయలక్ష్మి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. పాత పాల్వంచ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఇ.ఓ గా బాధ్యతలు స్వీకరించిన విజయలక్ష్మిని సన్మానించిన కార్పొరేటర్ విమలాదేవి పాత పాల్వంచలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి నూతన కార్యనిర్వాహణాధికారిగా విజయలక్ష్మిని బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం దేవాలయంలో నూతన ఇ.ఓ ను పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి



శాలువా, బోకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ చెరుకూరి భాగ్యలక్ష్మి, పావని నాగరాజు, కిలారి సుజాత, కంచర్ల విమల, పుల్లారెడ్డి మరియు భక్తులు పాల్గొన్నారు.

# ఆషాడ మాసం సందర్భంగా బీబీపేట్‌లో ఘనంగా మహంకాళి అమ్మవారి బోనాలు..



ప్రజాదివాస్

ఆషాడ మాసం సందర్భంగా బీబీపేట్ గ్రామంలో ఆదివారం శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను సమర్పించగా, భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పాల సాత్విక సాయి, ఉపసర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏబీఆర్ ట్రస్ట్ నుంచి మూడు కీలక సంక్షేమ కార్యక్రమాలు

- అల్లం బాలకిషోర్ రెడ్డి జన్మదినంఅల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా
- నిరుపేద మహిళలకు ఉచిత చీరల పంపిణీ.. సామూహిక అన్నదానం
- ఆగస్టు 15 నుంచి ఇల్లు లేని అర్హులైన నిరుపేద కుటుంబాలకు రూ. 5 లక్షల వరకు గృహ నిర్మాణ సహాయం
- నిరుద్యోగ యువతీ యువకులకు రూ.5 లక్షల వరకు స్వయం ఉపాధి ప్రణాళికలకు 75 శాతం వరకు ఆర్థిక తోడ్పాటు
- దసరా నుంచి ఆదరణ లేని 60 ఏళ్ల పైబడిన వృద్ధులకు ప్రతి నెల నిత్యావసర సరుకుల పంపిణీ




ప్రజాదివాస్
ప్రముఖ పారిశ్రామికవేత్త, జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి జన్మదినం, అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మిత్రులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు ఆదివారం గీసుకొండ మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమానికి హాజరైన నిరుపేద మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేయడంతో పాటు సామూహిక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి దంపతులకు జన్మదిన, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు అల్లం మర్రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీసుకొండ గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్‌కుమార్ మాట్లాడుతూ, అల్లం బాలకిషోర్ రెడ్డిఅల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి దంపతులు తనకు తెలియజేసిన సేవా సంకల్పాలను ప్రజలకు వెల్లడిస్తున్నట్లు తెలిపారు. సమాజంలోని అవసరమైన వర్గాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో అల్లం బాలకిషోర్ రెడ్డి ఎన్నో ఏళ్లుగా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం, నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఆర్థిక చేయూత, పేద కుటుంబాల వివాహాలకు సహకారం, ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహం, దేవాలయాల అభివృద్ధికి విరాళాలు, గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సహకారం అందిస్తూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నారని తెలిపారు. అల్లం బాలకిషోర్ రెడ్డి దంపతుల సూచన మేరకు ఏబీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టనున్న మూడు ప్రధాన సంక్షేమ కార్యక్రమాలను కూడా ఆయన వెల్లడించారు. గ్రామ సర్పంచ్ ఎన్నికలకు ముందు అల్లం బాలకిషోర్ రెడ్డి ప్రకటించిన మేరకు, రానున్న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇల్లు లేని అర్హులైన నిరుపేద కుటుంబాలకు గృహ నిర్మాణం కోసం రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. అలాగే, స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలనుకునే నిరుద్యోగ యువతీ యువకులు రూ.5 లక్షల వరకు వ్యాపార ప్రణాళికతో ముందుకు వస్తే, లబ్ధిదారులు 25 శాతం పెట్టుబడి సమకూర్చగా, మిగిలిన 75 శాతం మొత్తాన్ని ఏబీఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయంగా అందించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా, ఈ ఏడాది దసరా పండుగ నుంచి 60 సంవత్సరాలు దాటిన, కుటుంబ సభ్యుల ఆదరణ లేక జీవనం సాగిస్తున్న వృద్ధ మహిళలు, పురుషులకు ప్రతి నెల నిత్యావసర సరుకులను ఉచితంగా అందించే కార్యక్రమాన్ని ఏబీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. వేడుకలను సేవా కార్యక్రమాలతో అనుసంధానం చేస్తూ ఏబీఆర్ ట్రస్ట్ ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాలు నిరుపేద కుటుంబాలు, నిరుద్యోగ యువతీ యువకులు, ఆదరణ లేని వృద్ధులకు ఉపయోగపడే దిశగా ఉండటంతో కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ డా.పుల్లూరి శ్రీనివాస్ గౌడ్



ప్రజాదివాస్
నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినీ స్టేడియంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, స్నేహితులు, మహిళా వాకర్స్ ఉత్సాహంగా పాల్గొని పరస్పరం స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమానికి వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్, ఎస్సార్ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్నేహం మనిషి జీవితంలో ఎంతో విలువైన బంధమని, ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు మంచి స్నేహబంధాలను కొనసాగించడం ద్వారా ఆనందం,ఆత్మీయత పెరుగుతాయని అన్నారు. ప్రతిరోజూ వాకింగ్ చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు, వాకర్స్ మధ్య స్నేహభావం, ఐక్యతను పెంపొందించుకోవడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆడపు సదానందం, కోశాధికారి సంకినేని కృష్ణ, స్టేడియం ఇన్‌చార్జి, కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్, సభ్యులు కేశపాక అశోక్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.అలాగే ఉపాధ్యక్షులు అమ్మద్ పాషా, సంగేపు శ్రీనివాస్,మనోహర్ గౌడ్,సహాయ కార్యదర్శులు గండు రవి గౌడ్,వెంగల బిక్షపతి, మాజీ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సాన్యో శ్రీనివాస్,దొడ్డ రమేష్ గుప్త, లక్షపతి, క్రాంతి, సురేందర్, సాంబయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సభ్యులంతా కలిసి ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకోవడంతో మినీ స్టేడియం సందడి వాతావరణం నెలకొంది. ఆరోగ్యం, స్నేహం, ఐక్యతకు ప్రతీకగా నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ నిర్వహించిన ఈ వేడుకలు నిలిచాయి.

# పట్టు చేనేత సహకార సంఘం చైర్మన్, డైరెక్టర్లకు సన్మానం

- సహస్రార్జున ఆత్మీయ మిత్ర మండలి ఆధ్వర్యంలో..



ప్రజాదివాస్
ఆర్మూర్ లోని పట్టు చేనేత సహకార సంఘం చైర్మన్ గంగా మోహన్ చక్రు, వైస్ చైర్మన్ షికారి శ్రీనివాస్ లతో పాటు డైరెక్టర్లకు సహస్రార్జున ఆత్మీయ మిత్రమండలి సభ్యులు ఖాందేశ్ శ్రీనివాస్, గుజరాతి నివేదన్, జెస్సు ఆనంద్ శాలవలతో ఘనంగా సన్మానం చేశారు. మామిడిపల్లి లోని ఖాందేశ్ శ్రీనివాస్ కార్యాలయంలో ఆదివారం సన్మానం జరిగింది. పట్టు చేనేత సంఘం కార్యదర్శి వందన లక్ష్మీనారాయణ, కోశాధికారి బాదాం రాజ్ కుమార్, డైరెక్టర్లు పడాల్ నరేందర్, పడాల్ గణేష్, నూతన్ శ్రీనివాస్, ఖాందేశ్ సత్యంలను శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టు చేనేత సహకార సంఘాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. చక్రు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి సభ్యులు సాత్ పుతే శ్రీనివాస్, బొబిడే గంగా కిషన్, నూతన్ శ్రీనివాస్, బొచ్కర్ వేణు, డీజే సునీల్ పాల్గొన్నారు.

# ప్రపంచ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు మంత్రి దామోదర రాజనర్సింహ




ప్రజాదివాస్
మాతృప్రేమకు సమానమైమాటలకు అందని మమతగా,మనసు తలుపులు తెరిచే మధురానుభూతిగా,హద్దులు లేకుండా విహరించే పక్షిగా,కాలం చెట్టుపై చిరకాలం వికసించే పుష్పంగా,కలకాలం చెదరని కమ్మని కలగా నిలిచేది స్నేహం.జీవనయానంలో అడుగడుగునా వెలుగు దివ్వెగా,దారిపొడవునా చెరిగిపోని జ్ఞాపకాల చిరునామాగా,అవసరంలో గురువై దారి చూపే జ్ఞానదీపంగా,ఆప్యాయతలో ఇల్లై ఆత్మీయతను పంచే ఆశ్రయంగా,సన్నిహితుడై హృదయాన్ని అర్థం చేసుకునే అనుబంధంగా,ఆపదలో కాపాడే కత్తిలా అండగా నిలిచే ధైర్యంగా,ఆనందంలో నవ్వుల హారతిగా,బాధలో కన్నీటి తుడిచే ఓదార్పుగా నిలిచేది స్నేహమే.కమ్మని పిలుపుల మకరందమై,మౌనానికీ అర్థం చెప్పే భాషగా,హృదయాలను కలిపే వంతెనగా,మనిషి మనిషికి మధ్య మానవత్వపు వారధిగా,మాటలకు అందని మహదానందపు సారథిగా,కాలం చెరపలేని చిరస్మృతిగా,జీవితాన్ని పరిమళింపజేసే అమూల్య వరంగా శాశ్వతంగా నిలిచేది స్నేహం ఒక్కటే. ప్రపంచ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు!సిలారపు దామోదర రాజనర్సింహ వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు

# రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారికి బోనాలు

-ముఖ్య అతిథులుగా హాజరైన ఆందోల్ జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)



ప్రజాదివాస్
ఆందోల్ నియోజకవర్గంలో ఆషాడ మాసం సందర్భంగా అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో ఈరోజు 15వ వార్డులో రజకసంగము ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు తీయడం జరిగింది వర్షాలు బాగా పడాలే పాడిపంటలు బాగా పండాలె రైతులు ప్రతి ఒక్కరి ఇండ్లల్లో ఆనందం వెల్లివిరియలే అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరికి అమ్మవారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు )ఆత్మ కమిటి డైరెక్టర్ ఖాలేదు, కాంగ్రెస్ లీడర్ సోహెయిల్, చోటు, రమేష్, చెన్నయ్య, గంగని రమేష్, మురళి, రవి, సుబ్బు,చంటి, భరత్, రాజు, రమేష్, శ్రీనివాస్, జోగయ్య, అలాగే రజక సంఘం ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఝరాసంగం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసీల్దార్ భాస్కర్



ప్రజాదివాస్
ఝరాసంగం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలను తహసీల్దార్ భాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, ఆహారం నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారికి అందిస్తున్న ఆహారం నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాములో నిల్వ ఉంచిన బియ్యం, కూరగాయలు, ఇతర నిత్యావసర సరుకులను తనిఖీ చేసి, వాటి నిల్వ విధానాన్ని పరిశీలించారు.పాఠశాల నిర్వహణ, వంటగది పరిశుభ్రత, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన భోజనం అందించాలని, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పాఠశాల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

TGTEL/25/A0827

## ఆగస్టు 6న నాని 'ది ప్యారడైజ్' టీజర్..




కథానాయకుడు నాని - దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో రానున్న చిత్రం 'ది ప్యారడైజ్' . తాజాగా ఈ సినిమా టీజర్‌ను ఆగస్టు 6న విడుదల చేయనున్నట్లు శ్రీకాంత్ ఓదెల ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఇందులో నాని 'జడల్' పాత్రలో కనిపించనున్నారు. గతంలో వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'దసరా' మంచి టాక్‌ను సంపాదించుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. నానితో పాటు ఈ మూవీలో మోహన్‌బాబు, తనికెళ్ల భరణి, సోనాలి కులకర్ణి, సంపూర్ణేష్ బాబు, ఈశ్వరీ రావు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కయాదు లోహర్ కథానాయికగా మెరవనున్నారు. ఈ మూవీ సెప్టెంబరులో థియేటర్లలో విడుదల కానుంది.



## సైమా అవార్డ్స్ 2026.. ఉత్తమ నటుడు నామినేషన్స్.. పవన్‌తో పోటీపడేది వీళ్లే!


ఈసారి సైమా అవార్డ్స్-2026 వేడుక రసవత్తరంగా ఉండబోతోంది. దక్షిణాది భాషల్లో అత్యధిక నామినేషన్స్ దక్కించుకున్న చిత్రాల జాబితాను 'సైమా' అవార్డుల కమిటీ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు వివిధ కేటగిరీల్లో పోటీ పడుతున్న వారి వివరాలను వెల్లడించింది. సైమా అవార్డ్స్ - 2026లో తెలుగు నుంచి 'మిరాయ్' అత్యధికంగా 11 నామినేషన్స్ దక్కించుకుంది. 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీకి 10 నామి నేషన్స్ దక్కాయి. 'తండేల్', 'కోర్ట్' మూవీలు చెరో 9 నామినేషన్స్‌ను సొంతం చేసుకున్నాయి. సెప్టెంబరు 11, 12 తేదీల్లో జరిగే వేడుకల్లో ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు.ఈసారి తెలుగులో ఉత్తమ నటుడు కేటగిరీ నామినేషన్స్ ఆసక్తికరంగా ఉన్నాయి. అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ సారి నామినేషన్స్‌లో ఉండటం గమనార్హం. మొత్తం ఆరుగురు ఉత్తమ నటుడు విభాగంలో పోటీ పడుతున్నారు. పవన్‌కల్యాణ్ (ఓజీ), ధనుష్ (కుబేర), నాని (హిట్ 3) నాగచైతన్య (తండేల్), తేజ సజ్జా (మిరాయ్) వెంకటేశ్ (సంక్రాంతి వస్తున్నాం) ఇలా ఈసారి జాబితా భలే క్రేజీగా ఉంది. అన్నీ సూపర్‌హిట్ సినిమాలు కావడంతో పాటు, దేనికదే ప్రత్యేకమైనది. దీంతో ఎవరిని ఉత్తమ నటుడు అవార్డు వరిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

## గాయపడిన రష్మిక



మన తారల్ని గాయాలు వెంటాడుతున్నాయి. ఎప్పట్నుంచో బాధ పెడుతున్న గాయాలతోనూ, సెట్స్‌లో ఇటీవల జరిగిన కొన్ని ప్రమాదాలతోనూ పలువురు కథానాయకులు చికిత్సలు తీసుకుంటూ విశ్రాంతిలో ఉన్నారు. పలు వారాలపాటు వాళ్లు కెమెరా ముందుకు వెళ్లే పరిస్థితులు లేవు. అగ్ర కథానాయిక రష్మిక కూడా అదే తరహాలో గాయపడ్డారు. శారీరక శ్రమతో కూడిన యాక్షన్ సన్నివేశాలు, నృత్యాల కారణంగా ఆమె తుంటి భాగంలోని స్నాయువు పూర్తిగా తెగిపోయింది. ఆ గాయం తీవ్రతని గమనించిన వైద్యులు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేశారని రష్మిక సన్నిహిత వర్గాలు చెప్పాయి. తీవ్రమైన శారీరక శిక్షణ పొందేవాళ్లలోనూ, క్రీడాకారుల్లోనూ ఇలాంటి గాయాలు కనిపిస్తుంటాయని, ఆరు వారాలపాటు పూర్తిగా విశ్రాంతి తీసుకుంటూ చికిత్స పొందాలని వైద్యులు చెప్పినట్టుగా ఆ వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. రణబాలి, మైసా సినిమాల్లో నటిస్తున్న ఆమె కొంతకాలంగా వరుసగా యాక్షన్ సన్నివేశాలు, నృత్యాల కోసం సన్నద్ధం అవుతున్నారు. ఆ క్రమంలోనే ఆమె తుంటి భాగంలో తీవ్ర గాయమైంది. పాన్ ఇండియా స్థాయిలో నాలుగు భారీ సినిమాలు, పలు ఉత్పత్తులకు ప్రచార కార్యకర్తగా వ్యవహరిస్తున్న ఆమె గాయపడటంతో ఆయా సినిమాలు, ప్రకటన చిత్రీకరణలు నిలిచిపోనున్నాయి.

## అమ్మ మాట చిరకాలం




సుడిగాలి సుధీర్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం... 'సుధీర్స్ జోకర్'. అయేషా కథానాయిక. పీఎస్ సునీల్ పుప్పాల దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీనివాసులు.పి.వి., విజయ్ దొంకాడ, శ్రీధర్ మక్కువ నిర్మాతలు. ఇందులో గాయత్రిదేవి అనే ఓ కీలకమైన పాత్రని సీనియర్ కథానాయిక అభిరామి పోషిస్తున్నట్టుగా ఓ ప్రకటనలో తెలుపుతూ, ఆమె లుక్‌ని శనివారం విడుదల చేసింది చిత్రబృందం. అమ్మకు ఇచ్చిన మాట చిరకాలం మిగిలిపోతుంది... అనే శీర్షికతో విడుదలైన ఆ లుక్ హృదయాల్ని హత్తుకునేలా ఉంది. సినిమాకి గాయత్రిదేవి పాత్ర ఎంతో కీలకమని, అందులో అభిరామి నటన ఎప్పటికీ గుర్తుండిపోతుందని సినీవర్గాలు చెప్పాయి. మురళీశర్మ, అజయ్ ఘోష్, రమేశ్ ఇందిరా, విష్ణు ఓయ్, మురళీధర్‌గౌడ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, ఛాయాగ్రహణం: అహ్మద్ షెరీఫ్.

## భారత్‌లో రెండు రోజుల్లో స్పైడర్ మ్యాన్ రికార్డు వసూళ్లు..



మార్వెల్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' థియేటర్లలోకి వచ్చేసింది. గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ హాలీవుడ్ చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. టామ్ హాలండ్ హీరోగా నటించిన ఈ మూవీ భారత్‌లో తొలిరోజే రూ.60.60 కోట్ల నెట్ వసూళ్లను సాధించి రికార్డులను బ్రేక్ చేసింది. ట్రేడ్ వర్గాల అంచనా ప్రకారం.. ఈ చిత్రం విడుదలైన రెండోరోజు కూడా తన సత్తా చాటింది. దేశవ్యాప్తంగా 16,902 షోల ద్వారా రూ.49.35 కోట్లు రాబట్టింది. దీంతో రెండు రోజుల్లోనే భారత్‌లో ఈ మూవీ రూ.131.46 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. ఇక నెట్ కలెక్షన్ల విషయానికొస్తే రూ.109.95 కోట్లుగా నమోదైంది. మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం తొలిరోజు సుమారు 167 నుంచి 173 మిలియన్ డాలర్ల వసూళ్లు సాధించినట్లు సమాచారం.భారత్‌లో బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ పాత రికార్డులను బద్దలు కొడుతోంది. తొలిరోజు వసూళ్లతో జేమ్స్ కామెరూన్ 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' (రూ.40కోట్లు), రూసో బ్రదర్స్ 'అవెంజర్స్: ఎండ్‌గేమ్' (రూ.53కోట్లు) రికార్డులను బ్రేక్ చేసింది. ప్రస్తుతం థియేటర్లలో ఉన్న క్రిస్టోఫర్ నోలన్ 'ది ఒడిస్సీ', విజయ్ పొలిటికల్ థ్రిల్లర్ 'జననాయగన్' చిత్రాలకు ఇది గట్టి పోటీ ఇస్తోంది. ఓపెనింగ్ వీకెండ్ పూర్తయ్యేసరికి భారత్‌లో ఈ మూవీ రూ.200 కోట్ల మార్కును దాటుతుందని విశ్లేషకుల అంచనా. మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్‌లో టామ్ హాలండ్ 'స్పైడర్ మ్యాన్' సిరీస్ నుంచి వస్తున్న నాలుగో చిత్రమిది. గతంలో వచ్చిన 'నో వే హోమ్' భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. డెస్టిన్ డానియల్ క్రెటన్ దర్శకత్వం వహించిన ఈ తాజా సినిమాలో టామ్ హాలండ్‌తో పాటు జెండాయా, జాకబ్ బాటలాన్, సేడీ సింక్, జాన్ బెర్న్‌తాల్, ట్రామెల్ టిల్మాన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## నా క్లిప్పింగ్స్‌తో యువతను తప్పుదోవ పట్టించొద్దు: కంగనా రనౌత్



నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ ట్రోలర్స్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తన సినిమాల్లోని సన్నివేశాలను చూపిస్తూ విమర్శలు చేస్తోన్న వారికి గట్టి కౌంటర్ ఇచ్చారు. దయచేసి యువతను తప్పుదోవ పట్టించొద్దని హితవు పలికారు. ఇటీవల యువతను ఉద్దేశించి కంగనా వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కొందరు హిందూ యువతులు బాధ్యత లేకుండా.. స్వేచ్ఛ పేరిట తిరుగుతున్నారని ఆమె విమర్శించారు. వారిని 'గట్టర్ జనరేషన్' అని వ్యాఖ్యానించారు. దీనిపై సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేగింది. దీంతో కొందరు నెటిజన్లు కంగనా వ్యాఖ్యలను తప్పుబడుతూ.. ఆమె సినిమాల్లోని కొన్ని పాత్రలను, పాత వీడియోలను వైరల్ చేశారు.ఈ ట్రోలింగ్‌పై కంగనా ఇన్‌స్టాలో స్పందించారు. సినిమాల్లో తాను పోషించిన పాత్రలకు, నిజ జీవితానికి ముడిపెట్టొద్దని కోరారు. "నేను రూ.కోట్లు పారితోషికం తీసుకుని సినిమాల్లో ఆయా పాత్రలు పోషిస్తాను. పెద్ద పెద్ద ఈవెంట్లలో పాల్గొన్నప్పుడు నా చుట్టూ భారీ భద్రత ఉంటుంది. అలాంటి వాటిని ఉదాహరణగా చూపిస్తూ.. పబ్‌లలో, రోడ్ల మీద, ఫంక్షన్లలో కూడా యువత అలాగే ప్రవర్తించొచ్చని అంటారా? ఈ రెండూ ఒకటేనా?. నటిగా నా వృత్తికి తగ్గట్లుగా విభిన్న పాత్రలు పోషిస్తాను. ఈ విషయంలో నేను సిగ్గుపడాల్సింది ఏమీ లేదు. దయచేసి యువతను తప్పుదోవ పట్టించకండి. ఇవాళ ఇతరుల పిల్లలను మీరు తప్పుదోవ పట్టిస్తే.. రేపు ఆ పరిస్థితి మీ పిల్లలకూ రావచ్చు" అని కంగనా హెచ్చరించారు.

## భైరవుడి పాట



ఎస్‌జే సూర్య, కార్తి కథానాయకుడు కార్తి.. దర్శకుడు పీఎస్ మిత్రన్ కలయికలో రూపొందించిన విజయవంతమైన సినిమా 'సర్దార్'. ఇప్పుడీ స్పై యాక్షన్ థ్రిల్లర్‌కి కొనసాగింపుగా వీళ్లిద్దరి కలయికలోనే 'సర్దార్ 2' సిద్ధమైంది. ఎస్.లక్ష్మణ్ కుమార్, ఇషాన్ సక్సేనా నిర్మించారు. మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్, ఎస్‌జే సూర్య ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా సెప్టెంబరు 10న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఈ చిత్ర టీజర్‌ని విడుదల చేశారు. "శాంతం శాంతం.. శాంతమే ప్రశాంతం" అంటూ ఎస్‌జే సూర్య డైలాగ్‌తో మొదలైన టీజర్ ఆద్యంతం ఆసక్తిరేకెత్తిస్తూ సాగింది. "ఇద్దరూ గూఢచారులు. ఒకడు తండ్రి.. ఒకడు కొడుకు" అంటూ రా ఏజెంట్స్‌గా కార్తి పాత్రల్ని పరిచయం చేసిన తీరు.. వాళ్లు చేసిన యాక్షన్ హంగామా.. సూర్య స్టైలిష్ విలనిజం.. అన్నీ ఆకర్షణగా నిలిచింది. "ఇప్పుడు ప్రశ్న ఏంటంటే.. గెలవబోయేది మంచి విలనా.. చెడ్డ హీరోలా" అంటూ ఆఖర్లో ఎస్‌జే సూర్య చెప్పిన డైలాగ్ ఆసక్తిరేకెత్తించింది.